# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 27-03-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టును ఈరోజు పరిశీలించి.. అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.**
2. **పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు రాత్రి విజయవాడలో ఇఫ్తార్ విందు ఇవ్వనున్నది.**
3. **'స్వర్ణాంధ్ర'ను సాకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని పట్టణాభివృది శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు.**
4. **బాలల సమగ్ర అభివృద్దే తమ లక్ష్యమని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు.**

==========================

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టును ఈరోజు పరిశీలించారు. మధ్యాహ్నం 12 గంటల 10 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా విహంగా వీక్షణం ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించి నిర్వాసితులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం కాఫర్ డ్యామ్ పనులను ఆయన పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకోనున్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతి పై సమీక్ష నిర్వహించి, ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడానికి తీసుకోవలసిన చర్యలపై చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.

--------------------------

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు రాత్రి విజయవాడలో ఇఫ్తార్ విందు ఇవ్వనున్నది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ఈ రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ విందు కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ విందు నిర్వహణ కోసం కోటి యాభై లక్షల రూపాయలు ...., విజయవాడలో రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి 75 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు మంత్రి ఫరూక్ విజయవాడలో పాత్రికేయులకు తెలిపారు.

అదేవిధంగా పూర్వ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిన్న విజయవాడలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని.. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

---------------------------

కూచిపూడి నృత్యం మన వారసత్వ సంపద అని, దీన్ని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు నేర్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నిన్న రాష్ట్ర సచివాలయంలో జరిగిన రెండవ రోజు కలెక్టర్ల సదస్సు లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మన సాంస్కృతిక వైభవాన్ని చాటేలా నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

---------------------------

'వికసిత భారత్' సాధన లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర'ను సాకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని రాష్ట్ర పట్టణాభివృది శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. విజయవాడలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2047 పై జరిగిన జాతీయ సదస్సును మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకుపైగా తలసరి ఆదాయం సాధించాలన్న లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నట్టు పేర్కొంటూ..

..వాయిస్. 26 సెకన్లు....

---------------------------

బాలల సమగ్ర అభివృద్దే తమ లక్ష్యమని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లాలో చేపట్టిన బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాలల వనరుల కేంద్రాన్ని కలెక్టర్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చాయా చిత్ర ప్రదర్శనను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్దలు, నీతి ఆయోగ్ నుంచి ఒక ప్రతినిధి ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని, ఈ కేంద్రం ద్వారా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలపై అవగాహన వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తారని వివరిస్తూ..

...వాయిస్.. 30 సెకన్లు....

---------------------------

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్టా విద్యార్థులు డి హైడ్రేషన్ కు గురి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలలో మంచి నీటి విరామం ప్రకటించాలని పాఠశాల విద్యా శాఖ సంచాలకులు వి. విజయరామ రాజు ఆదేశించారు. ఈ మేరకు ఆయన నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. మంచినీటి విరామ సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా నీరు తాగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ...., అంతేకాకుండా ...., తరగతి గదుల్లోకి వారు మంచినీటి బాటిల్స్ తీసుకు వచ్చేందుకు అనుమతించాలని కూడా పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

కాగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తి మండల విద్యాధికారి భువనేశ్వరి తెలిపారు. పాఠశాలల్లో ఉదయం 8 గంటల 45 నిమిషాలకు ఒకసారి.. 10

గంటల 50 నిమిషాలకి రెండోసారి.. 11 గంటల 50 నిమిషాలకు మూడోసారి బెల్ మోగించి.. ఐదు నిమిషాల చొప్పున మంచి నీటి విరామం ఇస్తున్నామని తెలుపుతూ..

...వాయిస్... 22 సెకన్లు....

---------------------------

రాష్ట్రంలో వివిధ రంగాలకు విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రభుత్వం పురస్కారాలు ప్రదానం చేయనున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా 76 మందికి "కళారత్న పురస్కారాలు"..., వంద మందికి ఉగాది పురస్కారాలు బహూకరించనున్నది.

మరొక వైపు ... ఉగాది ఉత్సవాల నిర్వహణ కోసం ప్రతి జిల్లాకు 10 లక్షల రూపాయల చొప్పున మొత్తం 5 కోట్ల రూపాయల మేర నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం..., ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

---------------------------

మారుమూల గ్రామాలకు విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో రూపొందించిన కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సరఫరా పథకాల ద్వారా తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలోని తంగేళ్ళపాళ్యెం గ్రామానికి అధికారులు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఎప్పుడూ చీకట్లో ఉన్న తమకు వెలుగులు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలుపుతూ..

..వాయిస్.. 22 సెకన్లు....

---------------------------

రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్.. 2025కు నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి చెందిన పదిమంది విద్యార్థులు ఎంపికయ్యారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు...ప్రకాశం... తిరుపతి జిల్లాల నుంచి జిల్లా స్థాయి వికసిత భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాల్లో పాల్గొన్న వారిలో విశేష ప్రతిభను కనబరిచిన పది మందిని ఎంపిక చేశారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి వి.ఎస్.ఎమ్.రాజు కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 30 సెకన్లు....

======================